ఘనంగా బాలల దినోత్సవం



గాంధీ పీడియాట్రిక్ సర్జరీ విభాగంలో బాలల దినోత్సవంలో పాల్గొన్న వైద్యులు, చిన్నారులు

బన్సీలాల్‌పేట్, నవంబర్ 14: గాంధీ దవాఖాన పీడియాట్రిక్ సర్జరీ విభాగం హెచ్‌ఓడీ, ప్రొఫెసర్ కె.నాగార్జున ఆధ్వర్యంలో బాలల దినోత్సవం నిర్వహించారు. వార్డులో ఉన్న చిన్నారులకు బహుమతులు అందజేశారు. విశ్రాంత ప్రొఫెసర్లు డాక్టర్ సీఎం ప్రసాద్, డాక్టర్ భారతీరెడ్డి, నిలోఫర్ పీడియాట్రిక్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాస్, గాంధీ దవాఖాన పలు విభాగాల హెచ్‌ఓడీలు డాక్టర్ రవిశేఖర్‌రావు, డాక్టర్ సుబోధ్, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ శ్రీనివాస్, పీడియాట్రిక్ సర్జరీ విభాగం వైద్యులు డాక్టర్ మనోజ్, డాక్టర్ ఆశ్రిత్, డాక్టర్ హర్ష, డాక్టర్ భరద్వాజ్ పాల్గొన్నారు.

పద్మారావునగర్‌లోని స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో బోయిగూడ డీహెచ్‌కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలల దినోత్సవం నిర్వహించారు. పాటలు, ఆటలు, నృత్యంలో పాల్గొన్న చిన్నారులకు బహుమతులను అందజేశారు. ఉపాధ్యాయులు దేవిక, మమత, ప్రత్యూష, సంధ్య, మంజుల, ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ వై.సంజీవ్‌కుమార్, ఉపాధ్యక్షురాలు పావని, సభ్యులు అఖిల్, హరీశ్‌కుమార్ పాల్గొన్నారు.

బౌద్ధనగర్‌లో

ఉస్మానియా యూనివర్సిటీ: బాలల దినోత్సవాన్ని బౌద్ధనగర్‌లో ఘనంగా నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్, జీహెచ్ ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు కంది శైలజ వివిధ పాఠశాలలకు వెళ్లి పిల్లలకు చాక్లెట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. చిన్న పిల్లలను బౌద్ధనగర్ పార్కుకు తీసుకొని వెళ్లారు. అనంతరం నేతాజీ పబ్లిక్ స్కూల్‌లో విద్యార్థులకు స్పోర్ట్స్ మెటీరియల్‌ను పంపిణీ చేశారు.

బాగ్‌లింగంపల్లిలో

చిక్కడపల్లి: బాగ్‌లింగంపల్లి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విద్యా సంస్థల్లో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ముఖ్యఅథితిగా విద్యా సంస్థల సభ్యురాలు జి.రోషిని హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కళాశాల డైరెక్టర్ విష్ణుప్రియ, హైస్కూల్, ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపాల్స్ విట్టలచారి, మేరీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు టిఫిన్ బాక్సులు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేశ్

విద్యార్థులకు చేయూత

బొల్లారం: పాఠశాలలు, విద్యా వ్యవస్థను మెరుగుపరుచడమే లక్ష్యంగా కృషి చేస్తానని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ అన్నారు. తిరుమలగిరి ప్రభుత్వ పాఠశాలలో మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవం నిర్వహించారు. బోర్డు ఏడో వార్డు పరిధి సీనియర్ నాయకులు మురళీముదిరాజ్‌తో కలిసి విద్యార్థులకు టిఫిన్ బాక్సులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు విష్ణువర్ధన్‌రెడ్డి, ఉపాధ్యాయులు చంద్రకళ, భవిత, సువర్చల, సుందరి, జ్యోతి, వేదశ్రీ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వనితకాలనీలో

కంటోన్మెంట్: బోయిన్‌పల్లి వనితకాలనీలోని ప్రభుత్వ బాలికల ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం ఆశీర్వాదం ఆధ్వర్యంలో బాలల దినోత్సవం జరిగింది. కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ హాజరయ్యారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. అనంతరం ప్రతాప్ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు వాణిశ్రీ, పద్మావతి, సరిత, శోభారాణి, హరనాథ్, అనిత, సౌజన్య, మనీష, స్థానిక నాయకులు అజిత్‌కళ్యాణ్, వరప్రసాద్, క్రాంతి, శ్రీకాంత్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

వయోభారం అడ్డంకి కాదు

జేఏస్టీ శాయిని సన్మానిస్తున్న వయోధికులు

అమీర్‌పేట్, నవంబర్ 14: 80 ఏళ్ల దాటినా సామాజిక బాధ్యతల నిర్వహణలో ఉత్సాహంగా ముందడుగు వేస్తున్న జేహెచ్ ఎంసీ ఆసరా కమిటీ ఖైరతాబాద్ సర్కిల్ ఉపాధ్యక్షుడు జేఏస్టీ శాయి అభినందనీయులని ఏపీలోని ప్రకాశం జిల్లా ఒంగోలు సమీపంలోని ముక్తినూతలపాడు వయోధికులు అన్నారు. సనత్‌నగర్ మోడల్‌కాలనీ కమ్యూనిటీ హాల్ 'సంస్కృతి'లో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. వయోభారం శరీరానికే తప్ప, మనసుకు కాదటంటూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్న శాయిని ఘనంగా సన్మానించారు. యువతకు తీసిపోని విధంగా శాయి చేస్తున్న కృషి ఎందరికో ఆదర్శమని వారన్నారు. వయోధికులు వాసు, రామచంద్రరావు, రామకృష్ణ, ఉమామహేశ్వర ప్రసాద్, భుజంగరావు, మారుతీ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్వీ నూతన కమిటీల ఏర్పాటు

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్వీ నాయకుడు యాదా క్రాంతి

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 14: సికింద్రాబాద్ నియోజకవర్గంలోని తార్నాక డివిజన్‌లో ఉన్న శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో బీఆర్ఎస్వీ నూతన కమిటీని ఏర్పాటు చేశారు. కళాశాలలో బీఆర్ఎస్వీ విస్తృతస్థాయి సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా క్రాంతి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులు, నిరుద్యోగులను మోసం చేస్తోందని మండిపడ్డారు. విద్యార్థుల సమస్యలు తీర్చడంలో బీఆర్ఎస్వీ ముందుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు నవీన్‌నాయుడు, సతీశ్‌రెడ్డి, ప్రశాంత్‌వర్ధన్, అభిముదిరాజ్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంబీఏ ట్రావెల్ అండ్ టూరిజం మేనేజ్‌మెంట్ పరీక్ష ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 14: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంబీఏ ట్రావెల్ అండ్ టూరిజం మేనేజ్‌మెంట్ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్టు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్టు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

ఎంఈడీ, ఎంపీఈడీ సీట్ల భర్తీకి షెడ్యూల్ విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 14: రాష్ట్రవ్యాప్తంగా ఎంఈడీ, ఎంపీఈడీ సీట్ల చివరి దశ భర్తీకి షెడ్యూల్ విడుదల చేసినట్టు టీజీ సీపీజీఈటీ-2024 కన్వీనర్ ప్రొఫెసర్ ఐ.పాండురంగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్ సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు అభ్యర్థులు ఈనెల 18వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పారు. 18వ తేదీన వెరిఫికేషన్ వివరాలను వెల్లడిస్తామన్నారు. 19, 20 తేదీల్లో వెబ్‌ఆప్షన్లు ఎంపిక చేసుకోవాలని, 20న ఎడిట్ చేసుకోవచ్చన్నారు. ప్రాథమిక సీట్ల కేటాయింపు జాబితాను 22న విడుదల చేస్తామని, అభ్యర్థులు తమకు కేటాయించిన కళాశాలలో 26వ తేదీలోగా రిపోర్టు చేయాల్సి ఉంటుందని వివరించారు. ఇతర వివరాలకు అభ్యర్థులు తమ వెబ్‌సైట్‌లో చూసుకోవాలని సూచించారు.

డిగ్రీ కోర్సుల ఇన్‌స్టంట్ పరీక్ష రీవాల్యుయేషన్ ఫలితాలు

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 14: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ కోర్సుల ఇన్‌స్టంట్ పరీక్ష రీవాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్టు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీబీఏ, బీఎస్సీ, బీకామ్ కోర్సుల చివరి సెమిస్టర్ పరీక్షల రీవాల్యుయేషన్ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్టు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

క్రీడాకారులకు బహుమతులు ప్రదానం

ముషీరాబాద్, నవంబర్ 14: జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా అడిక్‌మెట్ డివిజన్ నల్లకుంట ప్రభుత్వ పాఠశాల, ఎస్‌వీఎస్ హైస్కూల్‌లో గురువారం క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రదానోత్సవం జరిగింది. కార్యక్రమంలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్న శిఖరాలు అధిరోహించాలని సూచించారు. బీఆర్ఎస్ అడిక్‌మెట్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సురేందర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత, నరసింహారెడ్డి, సురేందర్, రమేశ్, బీఆర్ఎస్ నాయకులు యూనిస్, అబ్బు, ఖలీల్, పవన్, అనురాధ, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు షురూ..

చిక్కడపల్లి, నవంబర్ 14: చిక్కడపల్లిలోని నగర గ్రంథాలయం సంస్థలో 57వ గ్రంథాలయ వారోత్సవాలు గురువారం గ్రంథాలయం సంస్థ కార్యదర్శి పి.పద్మజ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ శాస్త్రపితామహుడు ఎస్ఆర్ రంగనాథ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సౌత్ ఇండియా హిస్టరీ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ప్రొ.అర్జున్‌రావు

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 14: సౌత్ ఇండియా హిస్టరీ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ప్రొఫెసర్ అర్జున్‌రావు కుతాడి ఎన్నికయ్యారు. ఇటీవల కేరళలోని ప్రఖ్యాత మలబార్ క్రిస్టియన్ కళాశాలలో జరిగిన 43వ కాంగ్రెస్ మహాసభల్లో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఓయూ చరిత్ర విభాగంలో సుదీర్ఘకాలం సేవలందించిన ఆయన ఫ్యాకల్టీ ఆఫ్ సోషల్ సైన్సెస్ డీన్, ఆర్ట్స్, సికింద్రాబాద్ పీజీ కళాశాలల ప్రిన్సిపాల్, కాలేజ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ డీన్, చరిత్ర విభాగం హెడ్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ బాధ్యతలు నిర్వర్తించారు. పలువురు అధ్యాపకులు, డిగ్రీ, జూనియర్ కళాశాలల లెక్చరర్లు, పరిశోధక విద్యార్థులు ఆయనను అభినందించారు. ఈ ఎన్నిక తెలంగాణ రాష్ట్రానికి, ఓయూకు దక్కిన అరుదైన గౌరవమని అభివర్ణించారు.

కార్మిక కమిషనర్‌కు ఘనంగా వీడ్కోలు

సమావేశంలో కార్మిక కమిషనర్ కృష్ణఆదిత్య

చిక్కడపల్లి, నవంబర్ 14: ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని కార్మిక కమిషనర్ కార్యాలయంలో గురువారం కార్మిక కమిషనర్ కృష్ణ ఆదిత్యకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం జరిగింది. ఆయన ఇంటర్మీడియట్ బోర్డ్ డైరెక్టర్‌గా బదిలీ అయ్యారు. ఆయన కార్మిక శాఖ కార్యాలయన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారు. అనేక సంస్కరణలు తీసుకురావడంతో లబ్ధిదారులకు ఎంతో మేలు జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో అదనపు కమిషనర్ డాక్టర్ ఇ.గంగాధర్, సంయుక్త కమిషనర్లు చంద్రశేఖరం, శ్యామ్‌సుందర్ జాజు, హైదరాబాద్ జిల్లా సంయుక్త కమిషనర్ సునీత, అధికారులు ప్రమోద్‌రెడ్డి, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ వ్యతిరేకం

సమావేశంలో యునైటెడ్ ఫోరం అధ్యక్షుడు దయానంద్, మాల మహానాడు సమితి రాష్ట్ర అధ్యక్షుడు నర్మెట్ట మల్లేశ్, తదితరులు

చిక్కడపల్లి, నవంబర్ 14: ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగంలోని 341 ఆర్టికల్‌కు వ్యతిరేకమని మాల కులాల యునైటెడ్ ఫోరం అధ్యక్షుడు మాస్టర్ దయనంద్ అన్నారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా డిసెంబర్ 1న పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే సభకు మద్దతుగా గురువారం మాల మహానాడు సమితి రాష్ట్ర అధ్యక్షుడు నర్మెట్ట మల్లేశ్ ఆధ్వర్యంలో బుధవారం జవహర్‌నగర్‌లో సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దయానంద్ హాజరయ్యారు. నర్మెట్ట మల్లేశ్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రక్షించే సంస్థలే ఉల్లఘించడం బాధాకరం అన్నారు. పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించే సభను విజయంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేవంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు మన్నె శ్రీధర్, బల్వంత్ రావు, ప్రవీణ్, దళిత హక్కుల పోరాట సమితి ఫౌండర్ అధ్యక్షుడు బోనగిరి మంగ, డి.లలిత, పద్మారావు, ఆనంద్‌రావు, పవ్రీణ్, నరేశ్, రాజేందర్, వెంకటేశ్వర్, ఎన్.కృష్ణ, నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీ విద్యార్థి ఆత్మహత్యపై సమగ్ర విచారణ జరపాలి

సమావేశంలో మాట్లాడుతున్న పీడీఎస్‌యూ అధ్యక్షుడు పెద్దింటి రామకృష్ణ

ముషీరాబాద్, నవంబర్ 14: బాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థి స్వాతి ఆత్మహత్యపై సమగ్ర విచారణ జరిపించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు పెద్దింటి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ డిమాండ్ చేశారు. గురువారం విద్యానగర్‌లో మార్క్స్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రెండేండ్లుగా బాసర ట్రిపుల్ ఐటీ, రాష్ట్రంలోని ఇతర వసతి గృహాల్లో వరుసగా జరుగుతున్న విద్యార్థుల ఆత్మహత్యలు అనేక అనుమానాలకు తావిస్తుందని అన్నారు. దీని అంతటికి ఫ్యాకల్టి, యాజమాన్య సమస్యలే కారణమని ఆరోపించారు. విద్యార్థులు సమస్యలపై నిలదీస్తే ఒత్తిడికి గురిచేస్తున్నారని, ఆత్మహత్యలకు పరోక్షంగా పురిగోల్పుతున్నారని అన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు నర్సింహారావు, భాస్కర్, నరేందర్, పృద్వి తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నృత్యోత్సవం

ముషీరాబాద్: బంగారు తెలంగాణ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో గురువారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో నిర్వహించిన తిరుమల-సంగీత నృత్యోత్సవం పలువురిని ఆకట్టుకుంది. నృత్య గురువు రమ్య ఆధ్వర్యంలో వి.ఆద్య, దివ్య, అక్షర నృత్యత్యాలు కనువిందుగా సాగాయి. ఈ కార్యక్రమంలో వికీ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

నిధులు కేటాయించాలని మంత్రికి వినతి

సికింద్రాబాద్, నవంబర్ 14: నిధుల కొరతతో నిర్మాణ దశలో ఆగిపోయిన సీతాఫల్‌మండి ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని సందర్శించాలని లష్కర్ జిల్లా సాధన సమితి నేతలు హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. గురువారం మంత్రిని బంజారాహిల్స్‌లోని అధికారిక నివాసంలో కలిశారు. నూతన భవన నిర్మాణ సముదాయానికి గత ప్రభుత్వం రూ.30 కోట్ల నిధులను అప్పటి సీఎం కేసీఆర్ కేటాయించగా గత ఏడాది సెప్టెంబర్‌లో అప్పటి విద్యాశాఖ మంత్రి శంకుస్థాపన చేశారని లష్కర్ జిల్లా సాధన సమితి నేత పవన్‌కు మార్‌గౌడ్ మంత్రికి వివరించారు. నిర్మాణ పనులు ప్రారంభించిన తర్వాత నిధులు విడుదల కాకపోవడం వల్ల నిర్మాణం మధ్యలో ఆగిపోయిందని వివరించారు. కార్యక్రమంలో బల రాజ్‌యాదవ్, జగదీష్‌గౌడ్, సునీల్‌ముదిరాజ్, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్‌లో యూఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభలు

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 14: భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యూఎస్ఎఫ్ఐ) జాతీయ మహాసభలను వచ్చే నెల 14, 15 తేదీల్లో నిర్వహించనున్నట్టు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రవి తెలిపారు. విజయవాడలోని మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్నట్టు చెప్పారు. మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సంబంధిత కరపత్రాలను ఆర్ట్స్ కళాశాల ఆవరణలో గురువారం ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా సామాజికవేత్త మాడిశెట్టి అరుణ్‌కుమార్ హాజరై మాట్లాడుతూ విద్యలో సమానత్వానికై పోరాడాలని పిలుపునిచ్చారు. తిరుపతి, కోటేశ్, మణికంఠ, హరీశ్, శేఖర్, రాహుల్, అనిల్, రవి, రమేశ్ పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 14: ప్రతిఒక్కరూ తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని హైదరాబాద్ నగర అడిషనల్ పోలీస్ కమిషనర్ (ట్రాఫిక్) పి.విశ్వప్రసాద్ సూచించారు. నిబంధనలు పాటించకపోవడం వల్ల అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని చెప్పారు. ప్రమాదాల్లో ఎంతో మంది తమ విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిని నివారించాలంటే ట్రాఫిక్ నిబంధనలను పాటించడమే ఏకైక మార్గమని అభిప్రాయపడ్డారు. ఓయూలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ (ఐపీఈ)లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విశ్వప్రసాద్ హాజరై మాట్లాడుతూ ఐపీఈకి చెందిన విద్యార్థులు ట్రాఫిక్ విభాగానికి సేవలందించేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని, నగరంలో ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రయత్నిస్తామన్నారు. నగరంలోని జూనియర్, డిగ్రీ, ఇతర కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో ఒక ట్రాఫిక్ కాంక్లేవ్‌ను ఐపీఈ సహకారంతో నిర్వహిస్తామని తెలిపారు. నగర ట్రాఫిక్ విభాగంలో మల్టీమీడియా సెంటర్ ఏర్పాటు చేసేందుకు సహకరిస్తామని ఐపీఈ అధికారులు హామీ ఇచ్చారని ప్రకటించారు. ట్రాఫిక్ రద్దీ పరిస్థితి (భారీ వర్షం, రోడ్డుప్రమాదాలు వంటి పరిస్థితుల్లో), ఇతర వివరాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజెప్పేందుకు ప్రస్తుత రోజుల్లో సోషల్ మీడియానే ఏకైక సాధనమని అన్నారు. దీనికోసం మల్టీమీడియా సెంటర్ దోహదపడుతుందని వివరించారు. దీని ఏర్పాటు కోసం ఐపీఈ విద్యార్థులు ముందుకు రావడం గొప్ప విషయమని ప్రశంసించారు. తార్నాక సిగ్నల్‌ను తెరిచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని చెప్పారు. మరో పదిహేను రోజుల్లో పనులు పూర్తై సిగ్నల్ తెరుచుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఐపీఈ డైరెక్టర్ ప్రొఫెసర్ శ్రీనివాసమూర్తి, ట్రాఫిక్ ఏసీపీలు సంపత్‌కుమార్, శంకర్‌రాజు, సీఐలు రాంబాబు, సీహెచ్ శ్రీనివాసులు, ఏఎస్సై వెంకటేశ్వర్, ఐపీఈ అధ్యాపకులు ప్రొఫెసర్లు మెహర్ కరుణ, రామకృష్ణ, కేవీ అనంతకుమార్, శ్రీధర్‌రాజ్, డాక్టర్ సింజు శంకర్, డాక్టర్ విజయ్‌కుమార్ రెడ్డి, డాక్టర్ నరేశ్, డాక్టర్ ముజామిల్ అహ్మద్, డాక్టర్ రాకేశ్ ఫణీంద్ర, డాక్టర్ షహీన్, డాక్టర్ కేవీ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

దాతల చేయూతతో పారిశుధ్య బండ్లు

దాతలు సమకూర్చిన చెత్త సేకరణ బండ్లు

అమీర్‌పేట్, నవంబర్ 14: తమ కాలనీలో మెరుగైన పారిశుధ్య నిర్వహణకు అవసరమైన సామగ్రి, తోపుడు బండ్ల కోసం జీహెచ్ఎంసీపై ఆధారపడకుండా జెక్‌కాలనీ వాసులు వాటిని తామే సమకూర్చుకోవడం ఆదర్శమని జీహెచ్ఎంసీ ఖైరతాబాద్ సర్కిల్ ఏఎంహోహెచ్ డాక్టర్ చంద్రిఖర్‌రెడ్డి అన్నారు. గురువారం జెక్‌కాలనీ రెసిడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్ట్రీట్ నం.3లో జరిగిన కార్యక్రమంలో కాలనీవాసులు సమకూర్చిన 2 ట్రై సైకిళ్లు, 4 ద్విచక్ర తోపుడు బండ్లు, 4 గార్బేజ్ డంపర్ బాక్సులను ఏఎంహోహెచ్, వేణుగోపాల్ (జీహెచ్ఎంసీ కమిషనర్ ఓఎస్డీ) సమక్షంలో పారిశుధ్య సిబ్బందికి అప్పగించారు. ఏఎంహోహెచ్ మాట్లాడుతూ మెరుగైన పారిశుధ్య నిర్వహణకు అవసరమైన చేయూతను అందించడంలో కాలనీవాసులు తమవంతు చేయూతను అందించే విషయంలో చూపుతున్న చొరవ అభిందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ అధ్యక్షుడు డాక్టర్ మల్లు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి డి.రాజశేఖర్ చందు, కోశాధికారి టి.శివారెడ్డి, కోఆర్డినేటర్ ఎస్‌వై వెంకటేశ్వర్లుతో పాటు కాలనీవాసులు, దాతలు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డయాబెటిక్ శిబిరం

బన్సీలాల్‌పేట్, నవంబర్ 14: లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ ప్యారడైజ్ ఆధ్వర్యంలో ప్రపంచ డయాబెటిక్ దినం సందర్భంగా బన్సీలాల్‌పేట్‌లో ఉచిత డయాబెటిక్, నేత్ర పరీక్ష శిబిరం నిర్వహించారు. లయన్స్ క్లబ్ 320 హెచ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎన్.మనోహర్‌రెడ్డి, జోనల్ చైర్మన్ మారం సుబ్రమణ్యం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 200 మందికి పరీక్షలు నిర్వహించి, మధుమేహం లక్షణాలను, నియంత్రణ కోసం పాటించాల్సిన ఆహార నియమాలను ఈ సందర్భంగా వివరించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ ప్యారడైజ్ అధ్యక్షుడు సారెపల్లి గణేశ్ జన్మదినం సందర్భంగా పేదలకు అన్నదానం చేశారు. క్లబ్ అధ్యక్షుడు గణేశ్, ప్రతినిధులు సుమన్, హేమంత్‌కుమార్, కమలాకర్, చంద్రమోహన్, ప్రకాశ్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు కె.లక్ష్మిపతి, ప్రేమ్‌కుమార్, వెంకటేశన్ రాజు, సీమా, సాయి పాల్గొన్నారు.

రూ.303.62 కోట్లతో కంటోన్మెంట్ అభివృద్ధి

సిటీబ్యూరో, నవంబర్ 14 (నమస్తే తెలంగాణ): కంటోన్మెంట్ బోర్డు పరిధిలో రూ.303.62 కోట్లతో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్‌పేట ఓఆర్ఆర్ వరకు (ఎస్‌హెచ్-1), ప్యారడైజ్ జంక్షన్ నుంచి ఎన్‌హెచ్-44లోని డెయిరీ ఫామ్ రోడ్ వరకు రెండు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణ పనులను చేపడుతున్న సంగతి తెలిసిందే. రక్షణ భూముల మార్పిడికి బదులుగా కంటోన్మెంట్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.303.62 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టనున్నది. హెచ్ఎండీఏ కన్సాలిడేటెడ్ ఫండ్ ఆఫ్ ఇండియా (సీఏఫ్ఐ) కింద ఈ నిధులను డిపాజిట్ చేసి ఖర్చు చేయనున్నది. మౌలిక వసతుల కల్పనలో భాగంగా జీహెచ్ఎంసీ నాలా అభివృద్ధి పనులు, జల మండలి సీవరేజీ పనులను చేపట్టనున్నది. జల మండలి ఆధ్వర్యంలో దాదాపు రూ.122 కోట్లతో భూగర్భ మురుగునీటి వ్యవస్థను ఆధునీకరించనుంది. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో పికెట్ నాలా అభివృద్ధికి రూ.73 కోట్లతో పనులు చేపట్టనుంది. తద్వారా శేషాచలకాలనీ, ఎల్ఐసీకాలనీ, జూబ్లీ బస్‌స్టేషన్ పరిసర ప్రాంతాల్లో వరద ముంపు సమస్య తీరనుంది. హస్మత్‌పేట నాలా బలోపేతం పనులను రూ.95 కోట్లతో చేపట్టనుంది. హస్మత్‌పేట నాలా పరిధిలో ప్రోగ్రెసివ్‌కాలనీ, రాయల్ ఎన్‌క్లేవ్, పార్క్ వ్యూ ఎన్‌క్లేవ్, సాయిల్‌కాలనీ, భవానకాలనీ, చింతకుంట, బేగంపేట, ప్యాట్నీ నాలా పరిసర ప్రాంతాల్లో వరద ముంపు నివారణ పనులు చేపట్టనున్నారు. ఇందుకు మొత్తంగా రూ.303.62 కోట్లను ఖర్చు చేయనున్నారు.

దాతల చేయూతతో పారిశుధ్య బండ్లు

దాతలు సమకూర్చిన చెత్త సేకరణ బండ్లు

అమీర్‌పేట్, నవంబర్ 14: తమ కాలనీలో మెరుగైన పారిశుధ్య నిర